ChimataMusic.com

# ఏ జన్మదో.. ఈ సంబంధము??

**చిత్రం: రక్షణ (1993)**

**పాడినవారు:** M M కీరవాణి, చిత్ర

**గీతరచయిత:** ??

**సంగీతం:** M M కీరవాణి

---

**పల్లవి:**

అహాహ్.. లలలా..

లల లల లల లల లలలా..

అహాహ్.. లలలా..

లల లల లల లల లాలా..

ఏ జన్మదో.. ఈ సంబంధము??

ఏ రాగమో.. ఈ సంగీతము??

మనసే కోరే మాంగల్యం..

తనువే పొందే తాంబూలం..

ఈ ప్రేమ యాత్రలో॥

ఏ జన్మదో?? ఈ సంబంధము..

## చరణం 1:

ఒకరికోసం, ఒకరు చూపే.. మమత ఈ కాపురం..
చిగురు వేసే, చిలిపి స్వార్థం.. వలపు మౌనాక్షరం..

పెళ్ళాడుకున్న అందం.. వెయ్యేళ్ళ తీపి బంధం..
మా ఇంటిలోన పాదం.. పలికించె ప్రేమ వేదం!!

అందాల గుడిలోన పూజారినో?? పూబాటసారినో??

ఏ జన్మదో?? ఈ సంబంధము..

## చరణం 2:

లతలు రెండు, విరులు ఆరై.. విరిసె బృందావని..
కలలు పండి, వెలుగులాయే.. కలిసి ఉందామని..

వేసంగి మల్లె చిలకే.. శీతంగి వేళ చినుకై..
హేమంత సిగ్గులొలికి.. కవ్వింతలాయె కళకే!!

ఈ పూల ఋతువంత ఆ తేటిదో?? ఈ తోటమాలిదో??

ఏ జన్మదో?? ఈ సంబంధము..
ఏ రాగమో?? ఈ సంగీతము..

మనసే కోరే మాంగల్యం..
తనువే పొందే తాంబూలం..
ఈ ప్రేమ యాత్రలో!!

ఏ జన్మదో?? ఈ సంబంధము..